నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 12. 2025 | www.navatelangana.com

నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పి.బాలకిష్టయ్య గౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రాం నగర్ కాలనీలో ఆదివారం ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించ నున్నట్టు పి.బాలకిష్టయ్య గౌడ్ ట్రస్ట్ సభ్యులు బొల్లె చంద్రకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జగ్జీవన్ రాం నగర్ కాలనీలో నివాసం ఉంటున్న విద్యార్థిని విద్యార్థులకు ,మహిళలకు నిర్వహిస్తున్నామన్నారు.మహిళ లకు ముగ్గుల పోటీలు, పిల్లలకు కబడ్డీ, కోకో, కుర్చీల ఆట చెంచాల ఆట, పరుగు పందెం, డ్యాన్సు మొదలగు ఆటలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆటల పోటీలకు పాల్గొనేవారు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ ఆటల పోటీలలో గెలిచిన వారికి పి. బాలకిష్టయ్య గౌడ్ ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామ్ రెడ్డి సభ్యులు రాందాస్, కిల్లె గోపాల్ ఏ.రాములు కురుమూర్తి రాజకుమార్ లచే బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు.

జాతీయ రహదారిపై.. ట్రాఫిక్ ను పరిశీలన



నవతెలంగాణ-బాలానగర్.

సంక్రాంతి పండగ పురస్కరించుకొని హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు.. వెళ్తున్న వాహనదారులతో 44వ జాతీయ రహదారి పై ఓవర్ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో శనివారం భారీగా రద్దీ పెరిగింది. ఈ సందర్భంగా బాలానగర్ చౌరస్తా వద్ద మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి ముఖ్య కూడలిలో తలెత్తిన ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు.రహదారికి సర్వీస్ రోడ్డులో ఆటోలను ఇతర వాహనాలను నిలపరాదన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు హెడ్ క్వార్టర్ నుండి 10మంది అదనపు సిబ్బందిని నియమించామన్నారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయకుండా.. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఖాళీ స్థలంలో నిలపాలన్నారు. స్థానిక పోలీసులు రహదారిపై.. ఎప్పటికప్పుడు వాహనాల రద్దీని సమీక్షించి ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని ఎస్సై తిరుపాజీకి సూచించారు.జాతీయ రహదారిపై నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు జీఎంఆర్ సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జునగౌడ్, బాలానగర్ ఎస్సై తిరుపాజీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్సై



నవతెలంగాణ నవాబ్ పేట

యువత క్రీడల్లో రాణించాలని నవాబ్‌పేట ఎస్సై విక్రమ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి యువత ఐదవ సీజన్ కొల్లూరు ప్రీమియర్ లీగ్ పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన టోర్నీలో టాస్ వేసి కొనసాగించారు.ఈ పోటీలలో పాల్గొనే టీంలకు ప్రత్యేక అభినం దనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొ నడం వల్ల శారీరక ప్రశాంతతను, మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుం దన్నారు.నిరంతరం క్రీడలలో పాల్గొంటే దేహ దారుఢ్యం పెంపొందిస్తుంది అని అన్నారు. మొదటి మ్యాచ్ లో రాయల్ ఎలైవన్ పై పవర్ హిట్టర్స్ గెలుపొందారు రెండవ మ్యాచ్లో రాయల్ రేంజర్స్ పై సూపర్ స్ట్రైకర్స్ గెలు పొందారు మూడవ మ్యాచ్లో రన్ మేకర్స్ పై పవర్ హిటర్స్ గెలుపొందారని ఆర్గనైజర్స్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భర్త రఘు గుప్త జిల్లా మాజీ కాంగ్రెస్ యువత అధ్యక్షులు వాసు యాదవ్ ,మాజీ ఉపసర్పంచ్ నరసింహాచారి, నాయకులు కృష్ణ గౌడ్, కృష్ణయ్య ,కోట్ల గోపాల్ ,నర్సింలు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ భావాలు పెరుగుతాయి

- ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు



నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించుకోవడం ద్వారా కులమ తాలకతీతంగా స్నేహబవాలు పెరుగుతాయని, ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు అన్నారు. శనివారం మండలంలోని ఈదుల బాయి తండా గ్రామ పంచాయతీలో ఈపిఎల్ మూడో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మసు గుండ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ల సంఘం, మండల అధ్యక్షులు మథిన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, తండా లలో క్రీడల పోటీలు నిర్వహించడం ద్వారా చైతన్యం పెరుగుతుందని తెలిపారు. గతంలో మండల కేంద్రంలోని క్రికెట్ పోటీలు నిర్వహించేవారు అని ఇప్పుడు గ్రామ గ్రామాన యువకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం ద్వారా యువకులలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలో సమానంగా తీసుకోవాలని ఇప్పుడు ఓటమి చెందితే భవిష్యత్తులో గెలుపుకు నాంది పలుకుతుందని అని ఆయన క్రీడాకారులకు సూచించారు. గిరిజన క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాను నాయక్ 72 టీసెట్లను సొంత డబ్బులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు బాలయ్య . యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోదా కృష్ణ యాదవ్ ,మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, . మాజీ డైరెక్టర్ తిరుపతి స్వామి. సోషల్ మీడియా మండల అధ్యక్షులు పసుల శివ.జరుపల రవి. రాత్లావత్ రమేష్, జరుప్లావత్ రాజేందర్, మూడవత్ చంద్రు, రవి, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ మిడ్జిల్

మండలంలోని వెలుగమ్ముల గ్రామంలో శ్రీ లక్ష్మి చిన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు దేవాలయ చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు.11వ తేదీ నుండి 15వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. శనివారం పల్లకి సేవ అఖండ, దీపారాధన, పంచామృత అభిషేకం, గణపతి పూజ, సాయంత్రం స్వామివారిని ఊరేగింపు పల్లకి సేవ, 12వ తేదీ కళ్యాణోత్సవం తీర్థ ప్రసాద అన్నదాన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి ఊరేగింపు,ఉంటుందన్నారు. 13వ తేదీ పౌర్ణమి అనుద్ర నక్షత్రం పంచామృత అభిషేకం సత్యనారాయణ స్వామి వ్రతం స్వామివారికి అలంకరణ కార్యక్రమాలు, 14వ తేదీన బండ్లు, 15వ తేదీ చక్ర తీర్థ స్నానం పుష్ప వసంతత్సం, అనంతరం జాతర ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ రవీందర్ రెడ్డి కమిటీ సభ్యులు, సాయన్న దేవేందర్, మాసయ్య, శ్రీను తెలిపారు.

కేంద్ర సంగీత నాటక ఆకాడమి అవార్డు గ్రహీతకు సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ సంగీత నృత్య కళాశాల స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రాఘవ రాజ్ భట్ కు కేంద్ర సంగీత నాటక అకాడమి (కేంద్ర ప్రభుత్వం) అవార్డు నున్యూ ఢిల్లీ లో భారత రాష్ట్రపతి ద్రుపది ముర్ము చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో వారిని కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానిం చినట్లుగా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు తెలిపారు కథక్ నృత్యం లో తను చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు ఇచ్చిందని అవార్డు గ్రహీత రాఘరాజ్ భట్ తెలిపారు.కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు, సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు నాగార్జున, జె పాండు, సిబ్బంది ఈశ్వర్, కళాశాల డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు రామచేంద్రయ్య, గంగన్న పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం..?

- రెండు పడకల గదుల విచారణతో కుంగిపోతున్న పేదలు
- హడలిపోతున్న లబ్దిదారులు
- విచారణలో పారదర్శకత ఉండాలి
- ప్రజా సంఘాల నాయకులు

అవునన్నా.. కాదన్న బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మహబూబ్‌నగర్‌లో రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టారు. నిర్మించిన ఇండ్లను క్రిస్టియన్‌పల్లి 523 సర్వేనెంబరులో పట్టాలు ఉన్న వారికి రెండు పడకల గదులను కెటాయించాలని అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోజ్ లిస్టులను సైతం ప్రకటించారు. అర్హులకు ఇచ్చి అక్రమార్కులను తొలగించాలని సీపీఎంతో పాటు పలు ప్రజా సంఘాలు కోరినాయి. ఇంతవరకు బాగానే ఉంది. కాని అప్పటి ప్రభుత్వం 2400 ఇండ్లను దివిటిపల్లి, జెజెఆర్ వెనకాల, వీరన్నపేట, క్రిస్టియన్‌పల్లిలో నిర్మించి పలువురికి పంచారు. అయితే పంపకాలలో పేదలకు అన్యాయం జరిగిందని ఇప్పటికే అనేక సార్లు సర్వే చేశారు. అనర్హులను తొలగించడం సబబే గాని సర్వేల వల్ల అర్హులు సైతం ఇబ్బందులు పడుతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సర్వేయ రిపోర్టు పారదర్శకంగా బయట పెట్టి అనర్హులను తొలగించి నిజమైన లబ్దిదారులకు బరోసా కల్గించేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పారదర్శకంగా పేదలకు రెండు పడకల గదులను కేటాయించడంలో ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పట్టణంలో ఇండ్లు ఉండి పలుకుబడితో డబల్‌బెడ్ రూములు పొందారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా 523 సర్వే నెంబరులో పట్టాలు పొంది వాపస్ తీసుకుని నిజమైన లబ్ధిదారుల లిస్టును అనాటి కలెక్టర్ ప్రకటించారు. వారందరికి రెండు పడకల గదులు ఇస్తామని హామీ ఇచ్చారు.అందులో ఇంకా రెండు పడకల గదులు రాని వారు అనేక మంది ఉన్నారు. సర్వేల పేరుతో విచారణలు చేస్తున్నారు. ఈసర్వేలో బోగస్ ఎంత మంది ఉన్నారో నిజమైన వారెవరో త ప్రకటించి బోగస్ దారుల నుండి ధృవపత్రాలు తిరిగి తీసుకొని నిజమైర లబ్దిదారులకు అందజేయాలి. . సర్వేలు చేసినప్పుడల్లా వారం రోజులు ఇంట్లోనే పనులు వదులు కొని అధికారుల రాక కోసం ఎదురు చూస్తున్న పరస్థితుల్లో రోజు కూలీలు ఇబ్బం దులు పడుతున్నారు. విచారణ చేసినప్పుడు కొత్త నిబంధనలు పెట్టి సాధారణ ప్రజలను ఆందోళన కల్గించేలా చేస్తున్నారు.

కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు.

రెక్కాడితే గాని డొక్కనిండని కుటుంబం మాది. మాకు ఏ ఇతర ఆస్తులు లేవు. మాకు రెండు పడకల గది ఇచ్చారు. అయితే విచారణ పేరుతో మాటి మాటికి సర్వే పేరుతో పనులు నిలిపేసుకొని ఇంటి దగ్గర ఉండాల్సిన స్థితి ఉంది. ఇల్లు వచ్చిన సుఖం లేకుండా పోయింది.

ఓ లబ్ధిదారు, మహబూబ్‌నగర్

పారదర్శకత పాటించాలి



మహబూబ్‌నగర్ పట్టణ సమీపంలో గత ప్రభుత్వం 2400 ఇండ్లు నిర్మాణం చేశారు. అయితే వీటి పంపిణీలో అవక తవకలు జరిగా యన్న చర్చ సాగుతోంది.ఈ అవకతవకలను సర్వేల సందర్భంగా అక్రమార్కులు ఎవరు నిజమైన లబ్దిదారులు ఎవరో పారదర్శకంగా సర్వే రిపోర్టు బయట పెట్టాలి. అక్రమంగా పొందిన ఇండ్లను స్వాధీనం చేసుకోవాలి. గత కలెక్టర్ రోనాల్డ్ రోజ్ 500 పైచిలుకు ఇండ్లను పేదలను గుర్తించి లిస్టు ప్రకటించారు. అందలో ఇంకా రాని వారందరికి ఇండ్లను మంజూరు చేసి న్యాయం చేయాలి . 523 సర్వే నెంబరులో అక్రమంగా ప్లాట్లు పొందిన వారి నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాం.

ఏ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

భవిష్యత్తు తరాలకు ఓబన్న వీర గాధ ను అందించాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



భవిష్యత్తు తరాలకు వడ్డే ఓబన్న వీర గాథ అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం వడ్డెర ఓబన్న 218 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో వారి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఆయన గుర్తు చేశారు. బహుజన యుద్ధ వీరుల సహస గాధలను మనం స్మరించు కోవాలని వారు ప్రజలకోసం చేసిన త్యాగా లను సదా గుర్తుంచుకోవాలి అని ఆయన చెప్పారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ లో 5 మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కి పునాది రాయి వేసిన వడ్డెర జాతి అభ్యున్నతికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని చెప్పారు. మున్సిపాలిటీ నుంచి ఈ యొక్క విగ్రహం ఏర్పాటు కోసం 5 లక్షల రూపాయల అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ్యూల్ దాసరి, మైనారిటీ నాయకులు ఫయాజ్ నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల యాదయ్య పాల్గొన్నారు.

వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న మందకృష్ణ మాదిగ: డాక్టర్ పిడమర్తి రవి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వర్గీకరణ ఉద్యమాన్ని నేరుగార్చే ప్రయత్నంలో భాగంగా మందకృష్ణ మాదిగ మాలలతో కలిసి వ్యతిరేక ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమరి రవి ఆరోపించారు. శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహం లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయగా మందకృష్ణ మాదిగ వర్గీకరణ కాకూడదు అని మాలలతో వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్గీకరణ చేయడం మందకృష్ణ మాదిగ కు , బీజేపీ పార్టీకి ఇష్టం లేదన్నారు. బీజేపీ డైరెక్షన్లో మందకృష్ణ మాదిగ పనిచేసి మాదిగ సమాజాన్ని మనువాద భావజాలంతో పాడు చేస్తున్నారని అన్నారు. వర్గీకరణ చేయడానికి అనేక దశలో ప్రక్రియ మొదలుపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభు త్వం పై లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమం ఎందుకని అన్నారు. కృష్ణ మాదిగకు మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీ గారిని ఒప్పించి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టించాలని అది చేయకుండా మాదిగలపై కపట ప్రేమ కురిపించడం సిగ్గుచేటునే అన్నారు. ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన సభను విజయవంతం చేయాలని మహబూబ్నగర్ జిల్లా నుండి వేలాదిగా మాదిగలు దారిలు రావా లన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నంద్రు నరసింహ రావు, రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి పర మేశ్వర్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మెట్ట యదన్న, రాష్ట్రఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి దండు దేవన్న, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మహనీయులశోభయాత్ర ఉమ్మడి జిలా అధ్యక్షులు పాతురురమేష్ , కృష్ణ అరుణ్ లింగగల రవి, నర్సిములు, మల్లేష్ ,రంగస్వామి, మాడెన్న వెంకట్రాములు,చెన్నయ్య,యాదగిరి,విజయ్ ,గోపాల్, నరేష్ ,కృష్ణకాంత్ పాల్గొన్నారు.

అది మావోల లేఖ కాదు.. గిట్టని వారి పని

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై ఆరోపణలన్నీ అవాస్తం
- లేఖ రాసిందెవరో త్వరలో తేలుతుంది
- జడ్చర్ల సీనియర్ కాంగ్రెస్ నేతల వెల్లడి



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మావోయిస్టుల పేరిట వచ్చిన లేఖలో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు స్పష్టం చేశారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాద యాత్రలో ఏ హామీలైతే ఇచ్చారో ఆ హామీలను నెరవేర్చుకొనే దిశగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముం దుకు తీసుకు వెళ్తున్నారని, ఇది చూసి ఆయనంటే గిట్టనివారే మావోయిస్టుల పేరుతో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేసారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదిమి శివ కుమార్, నిత్యానందం, అశోక్ యాదవ్ మట్లాడారు.

ఈ సందర్భంగానే శివకుమార్ మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి, అవినీతి నియంత్రణే ధ్యేయంగా అనిరుధ్‌రెడ్డి పని చేస్తు న్నారని చెప్పారు. భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయాందో ళనలకు గురి చేస్తున్న వారిని ఎమ్మెల్యే అణిచివేసారని, అవినీతికి పాల్ప డింది తన బంధువులైనా ఎవరినీ వదిలి పెట్టకుండా చర్యలు తీసుకు న్నారని తెలిపారు.

ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వని నిఖార్సైన వ్యక్తి అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఉన్న వ్యక్తులో, పార్టీలో ఇలాంటి పని చేసి ఉంటాయని అను మానం వ్యక్తం చేశారు. నిత్యానందం మాట్లా డుతూ, రంగారెడ్డి గూడలో మావోయిస్టుల పేరిట ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వేసిన లేఖ మావోల పని కాదని, ఇది ఎమ్మెల్యే అంటే గిట్టనివారు చేసిన పని అని అభిప్రాయపడ్డారు. ఆలేఖలో కేవలం రంగారెడ్డిగూడ గ్రామానికి సంబంధించిన అంశా లను మాత్రమే రాయడం, ఆ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరులను గురించి మాత్రమే ప్రస్తావి ంచడం తమ అనుమానానికి కారణమని తెలిపారు. అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాద యాత్రలో ఏ హామీలనైతే ఇచ్చారో, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ హామీలన్నింటినీ నెరవేర్చే విధంగా పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. పాద యాత్రలో చెప్పిన విధంగానే నియోజక వర్గంలోని 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా బాటా బూట్లను పంపిణీ చేశారని తెలిపారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో రహదారుల పరిస్థితి అధ్వా న్నంగా ఉందని గమనించి ఆ రోడ్ల అభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారని, ప్రస్తుతం ఆ రోడ్ల పనులన్నీ పురోగతిలో ఉన్నాయని గుర్తు చేశారు. ఒక్క ఏడాది కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను తీసుకు వచ్చారని నిత్యానందం చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మావోల పేరుతో లేఖ రావడం అనుమానాస్పదంగా ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగి నప్పుడు రాని మావోల లేఖ ఇప్పుడు ఎలా వస్తుందని పేర్కొన్నారు.అశోక్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంటే గిట్టనివారే మావోల పేరుతో ఆయనపై దుష్ప్ర చారం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రంగారెడ్డిగూడ దేవుని మాన్యాలను కాపాడింది కూడా అనిరుధ్ రెడ్డేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగెళ్ల జ్యోతి, జడ్చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కా వెంకటేశం, రాజుగౌడ్, ఖాజా, నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కారు లారీని ఢీకొన్న బస్సు

- ఇద్దరు మృతి ,15 మంది గాయాలు

నవతెలంగాణ -జడ్చర్ల

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా 15 మంది గాయాలయ్యాయి శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఇప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జై భారత్ ట్రావెల్స్ సంస్థకు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుంది.జడ్చర్లపై వంతెన దాటిన తర్వాత హైదరాబాద్ నుంచి వస్తున్న కారును వెనుక నుంచి బస్సు ఢీ కొట్టింది. ఈ క్రమంలో పక్కనే ఆగి ఉన్న లారీని సైతం కొట్టడంతో లారీ బోల్తా పడింది. బస్సు లో ఉన్న ఇద్దరు ముఖ్యంగా 15 మంది స్వల్ప గాయాలు అయ్యాయని తెలిపారు. కారులో ఉన్న వారికి ప్రాణప్రయం తప్పిందన్నారు. జడ్చర్ల పట్టణం సీఐ ఆదిరెడ్డి ఎస్సై చంద్రమోహన్‌రావు సిబ్బందితో చేరుకొని క్షతగాత్రులను జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.జాతీయ రహదారిపై రాకపోకలను క్రమప ద్ధీకరించారు. బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జు రావడంతో వెనుక నుంచి ఉన్న ద్వారం నుంచి ప్రయాణికులను కిందికి దింపారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం: ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా క్రీడా మైదానం లో జరుగుతున్న 68 వ ఎస్జిఎఫ్ఐ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ రెండో రోజు ఆటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మహబూబ్‌నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. క్రీడాకారులకు కావాల్సిన అత్యవసర అవసరాలను, ఏర్పాట్లు ఏవైనా ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను మరియు నిర్వాహకులకు ఆదేశించారు. క్రీడాకారులతో మాట్లాడి ఏర్పాట్లపైన ఆరా తీశారు. క్రీడాకారు లందరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సామ్యూల్ దాసరి, ప్రవీణ్ కుమార్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రజినీకాంత్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ . మహ్మద్ జియోద్దీన్ , డాక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండగ పేరుతో రెంట్టింపు చార్జీ వసూల్ ?

- స్పెషల్ బస్ బోర్డుతో ప్రయాణికుల నడ్డి విడుస్తున్న ఆర్టీసీ
- నెలవారి పాసులు ఉన్న చెల్లవు.
- ప్రయాణికుల ఇబ్బందులు



నవతెలంగాణ బాలానగర్

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు తమ గమ్యానికి చేరుతు న్నందున ఆర్టీసీ యాజమాన్యం ఒకేసారి స్పెషల్ బస్ పేరుతో రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారు. బాలానగర్ నుండి జడ్చర్ల కు 30 రూపాయలు గతంలో నేడు స్పెషల్ బస్సులలో 60 రూపాయలు వసూలు చేస్తున్నారు. పాసులు. ఆధార కార్డులు చెల్లవు ఇష్టముంటే ఎక్కండి లేదా దీపోండి కండక్టర్ డ్రైవర్ల బెదిరింపులు బాలానగర్ ఆగని బస్సులు ప్రయాణికుల ఆవేదన ఎక్స్ప్రెస్ బస్సులు ఎక్కడ కానరాని ఆర్డినరీ బస్సులు ఎటు వెళ్లాలన్న స్పెషల్ బస్సులే. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు. నెలవారి పాసులు స్పెషల్ బస్సులో కూడా చెల్లుబాటు ఉండాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు చిరుతల శ్రీ కనకతార వీధి నాటక ప్రదర్శన

నవతెలంగాణ -జడ్చర్ల

బూరుగుపల్లి గ్రామంలో చిరుతల శ్రీ కనకతార వీధి నాటక ప్రదర్శన ఉంటుందని బీసీ జాగృతి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండ మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళా మండలి కమిటీ సభ్యుల సమావేశంలో బీసీ జాగృతి సేవ వ్యవ స్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఆదివారం నాడు సాయంత్రం రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు బూరుగుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళామండలి సభ్యులచే శ్రీ చిరుతల కనకతార వీధి నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారని తెలిపారు, కావున, పరిసర గ్రామాల ప్రజలు కళాకారులు, వీధి నాటకాన్ని తిలంకించి కళాకారులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంతులు రఘు రాములు, శ్రీకృష్ణ కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు గోరంట్ల మల్లేష్ యాదవ్, సభ్యులు గొడుగు శంకరయ్య, మేడిపురి నరసింహులు, గోరంట్ల రామకొండ.రామస్వామి, సత్తయ్య,, భరత్ కుమార్, నాగయ్య, కొండల్ యాదవ్, లక్ష్మయ్య పరమేష్ పాల్గొన్నారు



నేటి నుంచి బొల్లారంలో సంక్రాంతి క్రీడలు

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో 12వ తేదీ నుంచి 15 వరకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు, నాయకులు కురుమయ్య ,వెంకటస్వామి ,సురేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ ,కార్తీక్ ఐద్వా గ్రామ నాయకురాలు రాణి, చిట్టెమ్మ ,వరలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామస్థాయి కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల యువతి యువకులు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గోవర్ధనగిరిలో 13న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహించనున్నట్టు డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ ,అన్వర్ నిర్వాహకులు కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా మాంజాలు అమ్మితే కఠిన చర్యలు: ఎస్సై

నవతెలంగాణ - మదనాపురం

చైనా మాంజాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలో ప్రజలకు ఎస్ఐ శేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు.గ్రామాలల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పతంగి విక్రయదారుడు చైనా మాంజాలు విక్రయిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పతంగి ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మాంజా వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని సూచించారు. వ్యాపారులు ఈ దారాలను విక్రయించొద్దన్నారు. చైనామాంజాలు ఎవరైనా అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు గుర్తు చేశారు. పతంగులు ఎగిరేసేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఇటీవలే మరణించిన గోనూరు యాదగిరి స్మారకార్థం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన క్రికెట్ లీగ్ సీజన్ 3 పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కాసేపు ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన మందిరాలలో లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై.

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రార్థన ఆలయాలలో తీసుకోవలసిన భద్రత జాగ్రత్తల గురించి ఎస్సై సురేష్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి పట్టణ మండలంలోని అన్ని గ్రామాల ఆలయ పూజారులు, చర్చి పాస్టర్లు ,దర్గాల నిర్వాకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో భద్రత కల్పించడంలో భాగంగా , దొంగతనాలను అరికట్టుకు లాకింగ్ సిస్టంను యూనివర్సల్ ఇన్వెస్సిబుల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచన ప్రకారం ప్రతి గ్రామంలో దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అమర చింత పోలీసులు , వివిధ ప్రార్ధన మందిరాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ వనపర్తి రూరల్

సంక్రాంతి సంబరాలలో భాగంగా శనివారం నాడు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జన మైత్రి క్రీడలలో భాగంగా మహిళల కోసం ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధాన పాత్ర అని ఎలాంటి సాధనాలు కూడా ఉపయోగించకుండా ముని వేళ్ళతో వేసే ముగ్గులను ప్రపంచంలోనే స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తున్నారని ఆయన అన్నారు. అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ మనం దీనిని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ ముగ్గుల పోటీలకు ఆయన భార్య కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ఎస్పీ బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ సతీమణి అపర్ణ, డీసీఆర్బీ డిఎస్పీ ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళా ఎస్సైలు ,మహిళా కానిస్టేబుల్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరలను తగ్గించాలి:ఏఐవైఎఫ్.

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రపంచవ్యాప్తంగా బాలీవుడ్ స్థాయిలో రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నామని, పెంచిన సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్), జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎండి కుతుబ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా టిక్కెట్ల ధరలను పెంచేది లేదంటూ అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. కానీ సినీ పరిశ్రమ వారితో భేటి తర్వాత సీఎం మాట తప్పి గేమ్ చేంజర్ సినిమాకు అనుమతి ఇవ్వడం వెనక ఉన్న మతలబేంటని వారు ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం మాట మార్చారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూటకో నిర్ణయం తీసుకోవడం సరికాదని హితవు పలికారు. సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. సినిమా టిక్కెట్ల ధరలను పెంచొద్దనీ, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. టిక్కెట్ల ధరలను పెంచడంతో ప్రేక్షకులపై భారం పడుతుందనీ, వినోదాన్ని పేదలకు దూరం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వైఎఫ్ నాయకులు శేఖర్ మైబు రవి పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తొలగించాలి:సీపీఐ

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లు తొలగించాలని సీపీఐ గ్రామ కమిటీ నాయకులు సంబంధిత విద్యుత్ అధికారులకు శనివారం విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని చింత చెట్టుపై, నిర్మాణంలో వాల్మీకి భవనం పై విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని గ్రామ ప్రజలు భయాందోళన గ్రామ కమిటీ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు ఉన్నారు. స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులను కోరారు. స్పందించిన ఈ సుమన్ లైన్మెన్ జగదీష్ నాయకుని పంపించి పరిశీలించారు. విద్యుత్ వైర్లను తొందర్లోనే మారుస్తామని ఈ సుమన్ గ్రామ ప్రజలకు నాయకులకు హామీ ఇచ్చినట్లు జిల్లా కార్యదర్శి కుతుబ్ తెలిపారు. స్పందించిన అధికారులకు సీపీఐ నాయకులు రాజు, కృష్ణయ్య, కృతజ్ఞతలు తెలిపారు.

నేడు వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించే వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్టు వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి రజిని బాబు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజాసంఘాల నాయకులు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలు ప్రత్యేకతను అభిమానాన్ని పొందుతున్న విషయం తెలిసిందే 12 తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని (జాతీయ యువజన దినోత్సవం) కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్రీడాకారులు 5జట్లుగా విడిపోయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం పెబ్బేరు - గద్వాల జట్ల మధ్య స్నేహపూర్వకమైన టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ ను వీక్షించగలరని నిర్వాహకులు కృష్ణ కుమార్ రెడ్డి కోరారు.

రంగస్వామి గౌడ్ కు ఘన సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పట్టణ నికి చెందిన ఎస్. రంగస్వామి గౌడ్ కు ఇటీవల బీజేపీ వనపర్తి జిల్లా కౌన్సిల్ నెంబర్ నియామకం చేశారు.ఈ సందర్భంగా పెబ్బేరు మండల గౌడసంఘం అధ్యర్యంలో గౌడ సంఘం కమిటీ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఏ పార్టీ లో ఉన్నా అందరూ ఐక్యమత్యం ఉంటూ గౌడ కుల సమస్యలపై పోరాటం చేయాలని తెలిపారు. ఏ పార్టీ లో పదవులు వచ్చిన గౌరవించుకోవాలన్నారు.మండల గౌడ సంఘం అధ్యక్షులు ఎమ్. శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిన కార్యమంలో సంఘం నాయకులు పద్ద శేఖర్ గౌడ్, జి. నర్సింహా గౌడ్,శివశంకర్ గౌడ్, బస్వరాజు గౌడ్ ,వెంకటయ్య గౌడ్ ,రమేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, రాజుగౌడ్, కర్ణాకర్ గౌడ్, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

ఆదివారం | జనవరి 12. 2025 | www.navatelangana.com

సీఐటీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- వనపర్తి



2025 నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సీఐటీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సత్య శీలారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హీరో హెూండా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం.రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కె సునీత, ఏ బుచ్చమ్మ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, గంధం మదన్, సీఐటీయూ జిల్లా నాయకులు డి కురుమయ్య, జి బాలస్వామి, నందిమల్ల రాములు, బి కవిత, జి జ్యోతి, జి గట్టయ్య, బి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం

• వనపర్తి తూడి మేఘారెడ్డి



వనపర్తిలో..

నవతెలంగాణ- వనపర్తి

ఆంగ్లేయులతో అలుపెరగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన ధైర్య సహాసాలు అందరికీ ఆదర్శం అవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఓబన్న 209వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెర జాతి బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పరిష్కార చర్యలు చేపడతారని ఎమ్మెల్యే సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, సంగం నాయకులు వడ్డే కృష్ణయ్య, సంఘం సభ్యులు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి :స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్ట పాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య తహ సీల్దార్ రమేష్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు, పాల్గొన్నారు.

పెబ్బేరు : తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన తెలుగు ప్రజలు గర్వించదగిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతిని పెబ్బేరు మండల వడ్డెర సంఘం జిల్లా నాయకులు వడ్డె ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించడం మా వడ్డెర కులస్థులకు గర్వించదగ్గ విషయం అని నంద్యాల పరివాహక ప్రాంతానికి చెందిన రేనాటి ఉద్యమ వీరుడు, స్వాతంత్ర సమర యోధుడు.ఆరోజుల్లో బ్రిటిష్ వారు పంటలు పండుకున్న పన్నులు కట్టాలన్నారు. కార్యక్రమమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్ , జిల్లా యువత అధ్యక్షులు అంజి ,టౌన్ అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు బలరాం,వడ్డెర సంఘం నాయకులు యాదగిరి,రామకృష్ణ,రాజు,ఎల్లస్వామి లక్ష్మీనారాయణ,పిబాలకృష్ణ,విజయ్,నాగన్న,తిరుపతయ్య ,రాము,జనార్ధన్ ,రఘు,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణంలో శనివారం గాంధీ చౌక్ నందు వడ్డెర



వీపనగండ్లలో..

స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న

-తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు దాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

నవతెలంగాణ వనపర్తి

స్వాతంత్ర సమరయోధుడు, వడ్డే జాతి యోధుడు ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వ తరపున నిర్వహించాలని రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా వనపర్తి కలెక్టర్ రేటులో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళ రైతులతో భూ పన్ను వసూలు చేసేవారని, వారికి వ్యతిరేకంగా వడ్డే ఓబన్న భూపన్ను మేము కట్టము అని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడని అతన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఓబన్న మంచి మిత్రుడు అని, వారిద్దరూ బ్రిటిష్ సైన్యానికి ధీటుగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిత్యం బ్రిటిష్ వాళ్ళ తో పోరాటం చేసిన యోధులని అన్నారు. గత పది సంవత్సరాలు ఓబన్న జయంతిని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించలేదని, ఈ ప్రజా ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్ల ను ఆదేశించారన్నారు. ఇకపై ఆయన జయంతిని ప్రతి ఏటా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఓబన్న శారీరకంగా బలశాలి అని అన్నారు. ఓబన్న విగ్రహాన్ని వనపర్తి పట్టణంలో ఏర్పాటుకు



వనపర్తి రూరల్‌లో..

ఆరాధ్యుడు, స్వాతంత్ర సమరయోధుడు, తెల్లదొరలను గడగడ లాడించిన దీరుడు వడ్డే ఓపన్న 218 వ జయంతి వేడుకలను వడ్డెర కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి బాలసుబ్ర కాల్చి మిఠాయిలు పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే పరమేష్, వడ్డే నరసింహ, వడ్డే పెద్ద రాములు ,వడ్డే చిన్న రాములు, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత.. మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మిఠాయిలు పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు కార్యక్రమంలో వెంకటేష్, శివ, భీమన్న ,రఫిక్,గోపాల్, కురుమన్న ,కొండన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ఎనలేని సేవ చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, వడ్డే ఓబన్న 209 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలిసి ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ దేశ సేవకుడు, సరళతకు ప్రతీక, భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయనకు మనమంతా గౌరవ నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ కౌన్సిలర్స్ నక్క రాములు, చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ, లక్ష్మీరవి యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్, తిరుపతయ్య, నరేష్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఆర్ బి రవి ,సాగర్ ,సంగాకర ,ఖాజా, బాబా ఇర్ఫాన్ ,అస్లాం సమీర్ జాంగిర్, వసీం, ఈశ్వర్, సురేష్ ,కిరణ్ ,నందిమల్ల కిషోర్, కిరణ్ ,మోహన్ రాజ్, ప్రమోద్, శివ ,రియాజ్ ,జునేత్, హమీద్ పాల్గొన్నారు.

మదనాపురం :స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న అని దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె కృష్ణ అన్నారు.శనివారం మదనాపురం మండల కేంద్రంలో వడ్డెర కులస్తులతో కలిసి వడ్డె ఓబన్న 218 వ జయంతిని ఘనంగా జరుపారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షులు వడ్డె బాలస్వామి, ఉపాధ్యక్షులు వెంకటేష్, బాలరాజు, రాజన్న, కురుమన్న, వెంకటన్న, బాలకృష్ణ, పెద్దరాజు, శివుడు, మద్దిలేటి పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ :కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారత దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, వడ్డే ఓబన్న 259 జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ ,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు నక్క రాములు, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, లక్ష్మీ రవి యాదవ్, నందిమల్ల చంద్రమౌళి, డి వెంకటేష్, బొంబాయి మన్యం కొండ, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, త్వరలో ఓబన్న విగ్రహాన్ని పెట్టుకుందామని అన్నారు. ఓబన్న కలలుగన్న ఆశయాలను నెరవేర్చుటకు ప్రజా ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కానీ ప్రభుత్వ కార్యక్రమాల్లో కానీ వడ్డెర జాతి వ్యక్తులకు ప్రాముఖ్యత ఇచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి సహకరిస్తానని అన్నారు. అనంతరం వడ్డె జాతి ప్రముఖులు చిన్నారెడ్డిని ఘనంగ్గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డే శీను, వడ్డె జాతి పెద్దలు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కమ్మర్ మియా రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్, రాగి వేణు, అబ్దుల్లా, కోళ్ల వెంకటేష్, తిరుపతయ్య,భాస్కర్, విజయ్ బాబు, రామ్ జి నాయక్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు పాల్గొన్నారు.

'టెండర్లు లేకుండా శంకుస్థాపనలు '

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారని టెండర్లు లేని సబ్ స్టేషన్లకు శంకుస్థాపనలు చేయించారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసమర్ధత వల్ల రైతులకు యాసంగికి సాగునీళ్ళు ఇవ్వడం లేదని కేసీఆర్ హయాంలో 1,24,000 ఎకరాలకు వానకాలం ,యాసంగికి నీళు ఇచ్చామని ఆయన గుర్తుకు చేశారు. ప్రస్తుతం ఈ పాలనలో ఇద్దరు క్యాబినెట్ మంత్రులు సారథ్యం వహిస్తూ ఉన్నారని వారికి జిల్లా సాగు విస్తీర్ణం ఎంత, నీటి వాడకం ఎంత అని అంచనా వేయక పోవడం వారి అసమర్ధత అని విమర్శించారు. మాజీ మత్రి నిరంజన్ రెడ్డి ఆయన హయాంలో ముందుచూపుతో రంగారెడ్డి ఏదుల రిజర్వాయర్, ఏలూరు రిజర్వాయర్ పూర్తిచేసి సాగునీళ్ల అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని జిల్లా మంత్రులు ఇప్పటికైనా కళ్ల తెరిచి వాస్తవ పరిస్థితులు, తాము చేసిన తప్పులకు రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 7 గంటల మాత్రమే వచ్చేదని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి, పలువురు పాముకాట్లకు



గురై చనిపోయారని అటువంటి పరిస్థితుల నుండి కెసిఆర్ 24 గంటలు కరెంటు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు చేశారు, కానీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి 24 గంటలు కరెంటు వస్తలేదని ఎన్నోసార్లు అన్నారని ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ఎన్ని గంటలు వస్తుందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మంచి అవగాహన కలిగి ఉన్న వారిని తప్పుదోవ పట్టించి టెండర్లేని సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపనలు చేయించారని ఆయన ఆరోపించారు. మాజీ మత్రి ఈ నియోజ కవర్గంలో అనేక సబ్స్టేషన్లు మంజూరు చేయించి రైతులను కాపాడాలని తలుపునూరు, ఏదుల సబ్ స్టేషన్లు మాజీమంత్రి పూర్తి చేసినవేనని కానీ ఇప్పుడు వీరు మంది పైసలతో మంగళహారతులు పాడినట్లు ఉందని ఆయన అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హయాంలో మంజూరైనటువంటి పాలి టెక్నిక్, దూరస్తు, జేఎన్టీయూ, ఐటీ టవర్, రోడ్ల విస్తరణ పనులు ఏడాది అయినా కూడా అభివృద్ధికి దోచుకోవడం లేదని ఆయన అన్నారు. మాజీ మంత్రి మంజూరు చేయించిన బైపాస్, మార్కెట్ యార్డ్, ఐటీ టవర్ పూర్తిచేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కొత్త ఉద్యోగాల పోసే లేదని జీవో 46 ఎత్తివేసి అర్హులైనటువంటి వారందరికీ ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువ తను మోసం చేశారని ఎస్డిఎఫ్ నిధులు 50 కోట్లు ఖర్చు చేయలేని దీని స్థితి ప్రభుత్వానిది అని, జయ ంతి కు వచ్చిన 32 కోట్లు ఖర్చు చేయలేని దీనస్థితి ఈ ప్రభుత్వాన్ని అయినా విమర్శించారు. మార్కెట్ డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ, రుణమాఫీ 2 లక్షలు అందరికి అందజేస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందని, కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫీని 32,000 కోట్లతో పూర్తి చేస్తే, రేవంత్ ప్రభుత్వం 40 లక్షలకు రైతులకు రుణమాఫీ కోసం కేవలం 17 వేల కోట్లు కేటాయించిందని ఆయన అన్నారు, రైతు భరోసా ఎకరానికి 15000 అని చెప్పి 12000 ఇచ్చి రైతులను మోసం చేశారని ధాన్యానికి 500 రూపాయల బోనస్ అని వారికి ఇవ్వకుండా మోసం చేశారని ఆయన అన్నారు వెంటనే శ్వేత పత్రం విడుదల చేసి రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, గొర్రెల కాపుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, రఘుపతి రెడ్డి, జగన్నాథం నాయుడు, నందిమల్ల అశోక్, రాళ్ల కృష్ణయ్య, దొడ్ల రాములు, కే మాణిక్యం, మాధవరెడ్డి, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరా కాలనీలో ఇటీవల మరణించిన కావలి కుమార్ మరణించిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డికి సమాచారం తెలుపగా ఆయన ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఎనిమిదవ శ్రీనివాసపురంలో గుజ్జల చెన్నమ్మ మరణించిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డికి సమాచారం తెలుపగా ఆయన ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మండల గోపాల్, పోలికల బాలస్వామి,గుజ్జల నరసింహ,బొంగినిశివ, దేవర్ల చిన్నయ్య, శివశంకర్, వినయ్ ,తిరుపతి, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్‌లో మోడల్ స్కూల్ జయకేతనం

నవతెలంగాణ- పెబ్బేరు

10 భారత టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జనవరి 8 నుండి 10 వరకు జరిగాయి .తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులు మధ్యప్రదేశ్ జట్టుతో తలపడగా ఆ జట్టును అవలీలగా ఓడించి ప్రథమ స్థానం సాధించి క్రికెట్ టోర్నీని గెలుపొందారు. ఇంతటి ఘన విజయం సాధించిన క్రికెట్ జట్టు కెప్టెన్ చరణ్ ను జట్టు సభ్యులయిన యోగేశ్వర్,అఫ్రోజ్,పరుశురాముడు,.మహేశ్,సాక్లిక్,చందు,గణేశ్ తదితరులను అభినందించారు.విజయానికి మూల కారణమయిన ఫిజికల్ డెట్కరెక్టర్ కమలాకర్‌ను కోచ్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి,నరేశ్ కుమార్ అభినందించారు. విద్యార్థులు.భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలన్నారు. తద్వారా మోడల్ స్కూల్ కు మంచి పేరు తేవాలని సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో అధ్యాపకులు చిన్న గోపాల్, చిన్నయ్య,విజయలక్ష్మి ,డా.బుచ్చయ్య, మంగమ్మ, మోసిన్ ఫకీరయ్య, రమేష్,డా.నాగరాజు,వేణు, నర్సింహులు,గంగాధర్ రవికుమార్,ఖదీర్ నాగమణి,సుమిత్ర,హేమలత,అంజనీదేవి,హఫీజ్ ,సాహిత్య లు పాల్గొన్నారు.

బహుమతులందజేత

నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో 36 మంది మహిళలు, చిన్న వయసు గల ఆడపిల్లలు ఉన్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందినవారు.1వ విజేత బహుమతి శివమ్మ వనపర్తి 5000/-2వ విజేత బహుమతి సునీత పెబ్బేరు 3000/-,3వ విజేత బహుమతి ఉషారాణి శ్రీరంగాపూర్ 2000/- వీరికి సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో శంకర్ గౌడ్, సఖి సెంటర్ నిర్వాహకులు శ్రీ లక్ష్మి బహుమతుల ప్రధానం చేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో శంకర్ గౌడ్ ,సాహితీ కళావేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్రశేఖర్, జస్వంత్ రెడ్డి, నాయకులు పలుస రాజా గౌడు, ఈరపాగ కురుమన్న, జె ఆశన్న, అంకె వెంకటయ్య నాయుడు, జే పర్వతాలు, మండగిరి చిన్న గోవిందు గొల్లవాల తిరుపతయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - మదనాపురం

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.శనివారం నాడు ఆయన తెలిపిన వివరాల ప్రకారం...ఉదయం పూట గస్తి నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి మదనాపురంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆత్మకూరు వైపు నుండి కొత్తకోట వైపుకు వెళ్తున్న అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు వెల్లడించారు. తనిఖీ చేయగా అందులో 74 సంచులు 35 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ఉన్నాయన్నారు. వాహనాన్ని, డ్రైవర్ను స్థానిక పీఎస్ కు తీసుకొని వచ్చి విచారించగా డ్రైవర్ మహేష్ తండ్రి వెంకటన్న దుప్పల్లి గ్రామ వ్యక్తి అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నట్లు తేలిందన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కేజీకి 10 రూపాయల చొప్పున కొనుగోలు చేసి అధిక ధరకు అమ్మడానికి షాద్ నగర్ తీసుకొని వెళ్ళుచున్నానని డ్రైవర్ చెప్పినట్లు సూచించారు.సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్, ఇన్ఫోర్స్మెంట్ జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి వేణుగోపాల్ అక్కడికి చేరుకొని బియ్యాన్ని పరిశీలించిన తరువాత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేశామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ- వీపనగండ్ల

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల కోరం లాంటిదని కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు అగ్గన్న గారి శ్రీలత ప్రతాపరెడ్డి అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 33,000 చెక్కును ఆమె శనివారం కొప్పునూరు గ్రామంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, రమణారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

నవతెలంగాణ- వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్థాయి కాంగ్రెస్ మండల నాయకులు కుమ్మరి వెంకటస్వామి అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరిలో శనివారం జీపీఎల్ గ్రామస్థాయి క్రికెట్ పోటీలను కుమ్మరి వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాని స్తాయన్నారు. శరీర దారుఢ్యాన్ని పెంచుతాయని, గెలుపు ఓటములు పూర్తిగా తీసుకొని క్రీడలు ఆడాలని యువకులకు సూచించారు.కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రఘురెడ్డి పరమేశ్వర్ రెడ్డి, బిచ్చన్న యాదవ్, సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు .

లక్ష డప్పుల మహాప్రదర్శన రథయాత్రను విజయవంతం చేద్దాం

• ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - మదనాపురం

ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు,లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల వనపర్తి జిల్లాకు రథయాత్ర విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నాయకులతో కలిసి మాట్లాడారు.ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదిన చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని,వర్గీకరణ చేయకుండా ఇంకా మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు.ఇప్పటికే సమాజంలోని కవులు, కళాకారులు, మేధావులు, పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు వెయ్యి గొంతులు- లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారన్నారు. మాదిగలకు అండగా ఉంటామన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు రథయాత్ర విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని మాదిగ కూడలికి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుఅజ్జపాగ మాసన్న,అజ్జకొలు రాములు,దండు శ్రీనివాసులు,శివ ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్



నవతెలంగాణ-బల్మూరు

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్ అన్నారు. సీపీఐ(ఎం) బల్మూరు మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో ఎండి.లాల్ మమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసే దాంట్లో పారదర్శకత ఉండాలని ఏ స్కీం అమలు చేసిన గ్రామసభ ద్వారానే ఎంపిక చేయాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంకా 40 శాతం మందికి రుణమాఫీ కానీ రైతులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని వారందరికీ కూడా రుణమాఫీ వెంటనే రెండు లక్షలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, అట్లాగే రైతు భరోసా జూన్ నవంబర్‌లో వేయాల్సిన రెండు దెబ్బల రైతు భరోసా ఇప్పటివరకు వేయక పోవడంతో రైతులు ఆందోళన పరిస్థితిలో ఉన్నారని, వెంటనే ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇచ్చిన హామీ మేరకు రూ.15వేలు వారి అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోతే రాబోయే కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ రూపొందించే పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల కమిటీ సభ్యులు బాబర్, ఆంజనేయులు, బాలు, కృష్ణయ్య, లక్ష్మణ్ రాయుడు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గుంపాల దశరథం అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. వారి వెంబడి ఎంపీటీసీ బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ పరశురాములు, మంగి బాలయ్య, మంగి పెద్ద నరసింహ, మంగి కృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు, గుంపాల కృష్ణయ్య, ముల గర పరశురాములు, బొడ్డు అర్జున్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

షరతులు లేకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- బీఎంపీ పార్లమెంటు ఇంచార్జి గడ్డం విజయ్

నవతెలంగాణ-తాడూర్

షరతులు లేకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి ఇందిరామ భరోసా పథకం పేరుతో ఇస్తున్న రూ.12వేలు ఎలాంటి చెరతులు లేకుండా భూమి లేని ప్రతిపేద కుటుంబానికి ఇవ్వాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్‌లో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది భూమిలేని పేదలు ఉన్నారని వారందరూ వ్యవసాయ కూలీలుగా నేటికీ ధరలు రేట్లు, ఆర్థికంగా ఉన్న వారి దగ్గర పాలేరుగా కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు.వీరితో పాటు నేటికీ ఉపాధి హామీ పనికి కూడా పోకుండా వివిధ కూలి పనులు చేసుకుంటే జీవన కొనసాగిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ హామీ పథకం ద్వారా కనీసం 20 రోజులు పని చేసిన వారికే ఈ పథకం ఇస్తామని శరతు పెట్టడం వలన భూమిలేని చాలామంది ఆత్మీయ ఇందిరమ్మ పథకానికి అన్నారు. ఈ షరతులపై ప్రభుత్వం పునరాశించి ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.12వేలు ఇవ్వాలంటే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్రోళ్ల రాజు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి వ్రతాలు

నవతెలంగాణ-తెలకపల్లి



మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినానికి ముందు నిర్వహించే లక్ష్మీ నరసింహ స్వామి వ్రతాలు శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి వైభవంగా మహిళలు, భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మడేలయ్య స్వామి ఆలయానికి విరాళం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలో రజక కులస్తుల అరాధ్య దైవం మడేలయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు మట్ట వెంకటయ్య గౌడ్ రూ.2లక్షల విరాళం ప్రకటించారు. శనివారం మడేలయ్య స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులకు రెండు లక్షలు విరాళం అంది స్తున్నట్లు తెలిపారు.మట్ట వెంకటయ్య గౌడ్‌కు మడేలయ్య స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, పుల్లయ్య, హమీద్, రజక సంఘం అధ్యక్షుడు రెవల్లి రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్, కమిటీ సభ్యులున్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల గ్రామ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సీసీ,యూజీడీ పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ శనివారం తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, అధికారులు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, పార్టీ ముఖ్య నాయకులు పార్టీ అనుబంధ కమిటీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

13న ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఈ నెల 13న సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద కార్పాముల గ్రామంలో మహిళలకు ఉదయం 7గంటల నుంచి ప్రారంభమవుతాయని ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్, మాజీ ఉపసర్పంచ్ దొండ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని, పోటీలో పాల్గొనేవారు. 9848784821 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని వారు కోరారు.

అంగన్వాడి టీచర్ మృతి



తిమ్మాజీపేట : మండల కేంద్రంలో ఉన్న మూడవ అంగన్వాడీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న పద్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆమెను గత నెల రోజులుగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించి వైద్య పరీక్షలు చేయించిన ఫలితం లేకపోవడంతో శనివారం మధ్యాహ్నం ఆమె మృతి చెందారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు సంతాపం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు రాచూరు విద్యార్థి ఎంపిక



వెల్దండ : మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన గంగదారి అశోక్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. గచ్చిబౌలిలో రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు రాచూర్ గ్రామం విద్యార్థి ఎంపిక వడం హర్షించలేక విషయమని మండల ఉపాధ్యక్షులు బెక్కరి సురేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో చోటు సంపాదించాలని పలువు గ్రామస్తులు ఆకాంక్షించారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

ఆదివారం | జనవరి 12, 2025 | www.navatelangana.com

జీతాలు ఇవ్వాలని ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికుల నిరసన

నవతెలంగాణ-అచ్చంపేట



జీతాలు ఇవ్వాలని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులు శనివారం ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, పండుగకు కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా విధుల్లో చేరిన నాటి నుంచి పీఎఫ్ నిధులను అకౌంట్‌లో జమ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వస్తున్న కనీసం వేతనాలు ఇవ్వకపోవడంతో ఎలా జరుపుకోవాలని కార్మికులు కాంట్రాక్టర్, ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు చెల్లించకపోతే 13 నుంచి సమ్మెలోకి చేపడతామని హెచ్చరించారు. ఆస్పత్రి హెడ్ నర్స్‌కు సమ్మె పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, సయ్యద్, కార్మికులు కాశమ్మ, చెన్నమ్మ, పద్మ, గాయత్రి, సంధ్య, తిరుపతమ్మ, జయమ్మ, రేణుక, చిట్టెమ్మ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో పేరుకే పెద్దాస్పత్రి..!

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా మారింది కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రి తీరు. ఆస్పత్రిలో పనిచేస్తున్న పలువురు డాక్టర్లు ధనార్జినే ధ్యేయంగా ముందుకు సాగుతూ విధులకు ఎగనామం పెడుతూ తూతూ మంత్రంగా ఇలా వచ్చి అలా వెళ్తున్నారనే విమర్శలున్నాయి. ఆస్పత్రి పేరుకే పెద్దాస్పత్రిగా మారింది. ఆస్పత్రిలో ప్రజలకు చికిత్స అందించడానికి అవసరమైన పరికరాలు ఉన్నప్పటికీ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ప్రజలకు సేవలు అందడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడంతో వారు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

- సమయపాలన పాటించని డాక్టర్లు
- వైద్యం కోసం వచ్చి గంటల తరబడి ఎదురుచూపులు
- ప్రైవేట్ ఆస్పత్రులపైనే డాక్టర్ల మోజు
- ఆస్పత్రి వైద్యులపై మండిపడుతున్న ప్రజలు..
- ఎమ్మెల్యే హెచ్చరించినా పద్ధతి మార్చుకొని డాక్టర్లు..?





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలోని 50 పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రిలో విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు సమయపాలన పాటించడం లేదనడానికి నిదర్శనం శుక్రవారం ఉదయం 10గంటల 20నిమిషాలకు నవతెలంగాణ రిపోర్టర్ ఆస్పత్రికి వెళ్లగా అక్కడ ఒక్క డాక్టర్ కూడా కనిపించలేదు.వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్యం చేయాల్సిన డాక్టర్లు ఒక్కరు కూడా ఆస్పత్రిలో కనిపించలేదు. ఉదయం 8గంటల 30నిమిషాలకే ఆస్పత్రికి రావాల్సిన డాక్టర్లు 11గంటలైనా విధులకు హాజరు కాకపోవడంతో వైద్యం కోసం వచ్చే రోగులు గంటల తరబడి డాక్టర్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. గర్భిణీల పరిస్థితి అయితే చెప్పనక్కర్లేదు కూర్చోవడానికి కుర్చీలు కూడా సక్రమంగా లేకపోవడంతో గర్భిణీలు కింద కూర్చుంటున్నారు. వైద్యం కోసం వచ్చే గర్భిణీలు మూడు నాలుగు గంటల పాటు డాక్టర్ల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగైన వైద్యం అందకపోవడంతో గర్భిణీలు ప్రైవేటు ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆస్పత్రిలో ఒకరిద్దరు డాక్టర్లు మాత్రమే సమయపాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే వారికి వైద్యం అందిస్తున్నారు.మిగతా డాక్టర్లు మాత్రం సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి

- సమయపాలన పాటించని డాక్టర్లు..

కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రిలో పని చేస్తున్న పలువురు డాక్టర్లు సమయ పాలన పాటించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం 9గంట లకు హాజరై సాయంత్రం 4గంటల వరకు విధులు నిర్వహించాల్సిన కొంత మంది డాక్టర్లు 11గంటల తర్వాత విధులకు హాజరై మధ్యాహ్నం ఒంటిగంటకే ఇంటి ముఖం పడుతు న్నారు. దీంతో వైద్యం కోసం వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో డాక్టర్లు లేక ప్రైవేట్ ఆస్పత్రి వైపు మొగ్గు చూపుతున్నారు.

- ఎమ్మెల్యే హెచ్చరించిన పద్ధతి మారలే..!

ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వాస్పత్రిని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని పలువురు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకటి రెండు రోజులు షరా మామూలైంది. ఆస్పత్రిలో పనిచేస్తున్న పలువురు డాక్టర్లపై ఎమ్మెల్యే కసిరెడ్డికి స్థానికులు ఇటీవల ఫిర్యాదు చేశారు.

- అనుమతి లేకుండా ఫోటోలు ఎలా తీస్తారు..

ప్రభుత్వాస్పత్రిలో మా అనుమతి లేకుండా ఫోటోలు ఎలా తీస్తారంటూ ఆస్పత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ చిందులు వేశారు. ఖాళీ కుర్చీలు, వైద్యం కోసం వచ్చిన రోగుల ఫోటోలు తీస్తే మీకు ఇబ్బంది ఏమిటి అంటూ ప్రశ్నించడంతో ఆమె గుమ్మనకుండా పక్కకు జరిగింది. ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్లతోపాటు సిబ్బంది సైతం ఇష్టా నుసారంగా వ్యవహ రించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారి పనితీ రు మార్చుకోకుండా ప్రశ్నించే వారిపై చిందులు వేయ డం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వేలకు వేలు వేత నాలు తీసుకొని పనిచేస్తున్న సిబ్బంది ఇప్పటికైనా పనితీరు లో మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రైవేట్ ఆస్పత్రులపైనే కొంతమంది డాక్టర్ల మోజు..

ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కొంతమంది డాక్టర్లు వారి మోజు మొత్తం ప్రైవేట్ ఆస్పత్రులపైనే ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దపెద్ద ఆస్పత్రులు నిర్మించుకున్న డాక్టర్లు ప్రభుత్వాస్పత్రిలో కేవలం టైంపాస్ కోసమే పనిచేస్తున్నారని విమర్శలున్నాయి. ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులను ప్రైవేటు ఆస్పత్రులకు సిఫారసు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారుల స్పందించి ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఎవరు అధికారంలో ఉంటే వారికి సలాం అంటున్న డాక్టర్లు..

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న పలువురు డాక్టర్లు ఎవరు అధికారంలోకి వస్తే వారికి సలాం అంటూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు వెల్దండ, కల్వకుర్తి మండల కేంద్రం పలువురు నాయకులతో చనువుగా ఉంటూ పబ్బం గడుపుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్లేట్ ఫిరాయించారు. నేడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడికి వత్తాసు పలుకుతూ మళ్లీ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు బాహాటంగా అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





నవతెలంగాణ-వంగూరు

మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి గేటు నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి తిమ్మరాశిపల్లి ఎల్లికల్ రోడ్డు వరకు 19కిలో మీటర్లు 35 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు చేపడుతున్నామంటే మండల వాసులు గర్వించదగ్గ విషయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అదేవిధంగా కోనేటిపూర్ గేటు నుంచి దొంతుల గుట్ట తండా వరకు 8 కోట్ల వ్యాయంతో బీటీ రోడ్డు వేయడం జరుగుతుందని, 2 రోడ్లకు భూమిపూజ చేశారు. ఇంకా మండలానికి పెద్ద ఎత్తున ప్యాకేజీ వస్తుందని తెలిపారు. సీఎం సొంత మండలం కావడంతో మోడల్ మండలంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, శ్రీ గోల్డ్ వెంచర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. వాలీబాల్ టోర్నమెంట్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ మాజీ జడ్పీటీసీ కేవీయస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగా రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, వేమారెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, జనార్ధన్, గఫూర్, ఖయ్యుమ్, శివశంకర్, జాంగిర్, క్రీడాకారులు, వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- సీఐటీయూ, ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డీ.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని సీఐటీయూ, ఆల్ హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి డా.ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి సంపన్న వర్గాలకు అనుకూలంగా నాలుగు కోడలుగా చేసి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు కట్టబెట్టిందని దుయ్యబట్టారు. హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమాలీ కార్మికులు హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులివ్వాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. హమాలీ సంఘం నాయకులు సత్యం, పకీర, బిచ్చన్న, రాముడు, సూరి, రామచందర్, శివ, శ్రీను, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

- మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్

నవతెలంగాణ-కల్వకుర్తి

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్, గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి పాలది రామేశ్వరయ్య అన్నారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని మాదిగ ఉద్యోగులు మేధావులు హైద్రాబాద్‌లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ అమలుకు జరుగుతున్న మేధావుల సదస్సుకు సోమవారం భారీగా తరలివెళ్ళారు. మాదిగ ఉద్యోగులకు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామి మాదిగ, సీనియర్ పాత్రికేయులు దుబ్బ నాగేష్ సంఘీభావంగా ప్రకటించారు. మంద కృష్ణ మాదిగ మూడు దశ సుదీర్ఘ పోరాటం వల్లే సుప్రీం కోర్టులో వర్గీకరణ తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. మాలలు వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టు తీర్పును అపహాస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆపహస్యం చేయడమేనన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎంతటి ఉద్యామానికైన సిద్ధమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు నారాయణ, రామస్వామి, యాదగిరి, కొప్పు వెంకటయ్య, జగన్, పర్శారాములు, జంగయ్య, కృష్ణయ్య అంజి తదితరులు పాల్గొన్నారు.

జియగూడ జంగయ్య యాదవ్ జన్మదినం

నవతెలంగాణ-వెల్దండ



కాంగ్రెస్ నాయకులు, జియాగూడ యాదవ సంఘం నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, సంజీవ్ కుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో జక్కుల చిన్న జంగ య్య యాదవ్ పేరిట ఉన్న కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు నారాయణ, అలీ భాయ్, రాజు యాదవ్, జక్కుల రామయ్య, కొండల్, శ్రీను, నరేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర పోరాటంలో నిజమైన దేశభక్తుడు వడ్డే ఓబన్న



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

భారతదేశంలో ఆంగ్లేయుల నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన నిజమైన నికాసన యోధుడు వడ్డే ఓబన్న అని కొల్లాపూర్ తాలూకా బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జి జరుపటి డాక్టర్ కురుమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట నికాసైన, పేద ప్రజల, బడుగు బరువైన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమర యోధుడు వడ్డెర ఓబన్న అన్నారు. స్వాతంత్ర సమర యోధుడు ఉయ్యాలవాడి నరసింహారెడ్డి అనుచరుడుగా,సైన్యాధిపతిగా ముఖ్యపాత్రను వహించారని కానీ ఆయన గుర్తింపు ఎక్కడ ప్రస్తావన లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా బీసీ అధ్యక్షులు పసుపుల నరసింహ, ఉపాధ్యక్షులు ఇరగదీన్ల మల్లేష్, దండుగుల మద్దిలేటి కొమిరి రమేష్, ప్రధాన కార్యదర్శి జరపటి రాజు, కోశాధికారి వల్లపు మల్లేష్, మండల మాజీ అధ్యక్షులు ఓర్సు చిన్న సుల్తాన్, పసుపుల నిరంజన్, వెన్నచర్ల వడ్డెర సంఘం నాయకులు సంపంగి శేఖర్, సంపంగి రవి, సంపంగి శేఖర్, సంపంగి సుబ్బయ్య, ఫీట్ల రవి, సంపంగి రాజు, శ్రీమిత్ర ఫోటో స్టూడియో రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

కరెంటు తీగలకు తగిలి వరి గడ్డి డీసీఎం దగ్ధం

- ఆరు లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని జప్తిసదగోడు గ్రామంలో ప్రమాదవశాత్తు షార్ట్ తో గడ్డిలోడ్తో వెళ్తున్న డీసీఎం శనివారం దగ్ధమైంది. ఫైర్, పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జప్తి సదగోడు గ్రామానికి చెందిన రైతు శ్యాంసుందర్ రెడ్డికి చెందిన వరి గడ్డిని అచ్చంపేట మండలంలోని ఫుల్జలా గ్రామ రైతు బస్వయ్య 20 వేలకు కొనుగోలు చేశారు. ఆ గడ్డిని తరలించడానికి తాడూరు గ్రామానికి చెందిన కాకునూరి ఆంజనేయులు డీసీఎంను అద్దెకు తీసుకొచ్చారు. గడ్డి లోడ్ చేసుకొని తిరుమలాపూర్ రోడ్డుపై వస్తున్న తరుణంలో రోడ్డుపై ఉన్న ఎల్టిలైన్‌కు డీసీఎంపై ఎత్తులో ఉన్న గడ్డి కట్టలు తగిలి వైర్లు తెగిపడి మంటలు వ్యాపించి గడ్డి అంటుకొని ఫైర్ సిబ్బంది వచ్చేలోపే గడ్డి పూర్తిగా కాలిపోయింది. డీసీఎం క్యాబిన్ ముందు భాగం కూడా సగం కాలిపోయింది.మిగతా భాగాలు అంటుకోకుండా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపులోకి తీసుకొచ్చారు.ఫైర్ సిబ్బంది పోలీసులు పంచనామా నిర్వహించి సుమారు 6 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలిందని అంచనా వేశారు.

క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ-వెల్దండ

క్రీడాకారులు గ్రామాలలో నిర్వహించే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నతస్థాయికి చేరాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఈదమ్మ బండ తండాలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగల సమయంలో గ్రామాలలో క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల ప్రతిభ తెలియడంతో పాటు గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందన్నారు. క్రీడా పోటీల వల్ల సత్సంబంధాలు పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్,విజితా రెడ్డి, పత్యానాయక్,మాజీ వైస్ ఎంపీపీలు వెంకటయ్య గౌడ్, హైజాక్, మాజీ ఎంపీటీసీలు నిరంజన్, హనుమంత్ నాయక్, మాజీ సర్పంచ్‌లు అంజి, తిరుమల రావ్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, క్రీడా పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వెల్టూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలో అతిపెద్ద గ్రామమైన వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మండలానికి సుదూర ప్రాంతాలైన పెనిమెళ్ళ, లత్తిపూర్, గువ్వలోనిపల్లి, పిరట్వాన్‌పల్లి, అయ్యవారిపల్లి, వెల్టూరు, ఈరట్వాన్‌పల్లి, సూర్య తాండ, రాయిచెడు తదితర గ్రామాలకు దూరం కావడంతో మండలంలో వివిధ కార్యాలయాల పనులపై ప్రజలకు దూర భారం పెరిగిందని ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉన్నత అధికారులు, వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రతినిధి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి వెల్టుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

ఆత్మ రక్షణకు కరాటే దోహదం



నవతెలంగాణ - మక్తల్

విద్యార్థులు కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని చిట్యాల గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య అన్నారు. మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో శనివారం డ్రెగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ నిర్వహించారు. భాగంగా చిట్యాల, ముసలాయిపల్లి, అనుగొండ, మక్తల్ నుండి దాదాపుగా 100 కు పైగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థిని విద్యార్థులుహాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కరాటే ఒలంపిక్ లో ఉండడం కరాటే సర్టిఫికెట్స్ 2శాతం కోటాలో ఉండడం మీ భవిష్యత్తుకు చాలా ఉపయోగపడతాయని వారు అన్నారు. కరాటే విద్యార్థిని విద్యార్థులు నేటి బాలలే రేపటి తరాలకు పునాదులు అన్నారు. కరాటే విద్యార్థులు విద్యార్థులు కరాటేలో రాణిస్తే ఆర్మీలో దేశ రక్షణ కొరకై అదేవిధంగా పోలీస్ శాఖలో మంచి భవిష్యత్తు ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమము మా చిట్యాల గ్రామంలో నిర్వహించినందుకు వారిని అభినందించారు. ఈ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నటువంటి మాస్టర్ చాంద్ పాషాను అభినందించారు కార్యక్రమములో మాజీ సర్పంచ్ అబ్దుల్ హుస్సేన్, కో ఆప్షన్ నెంబర్ రహమత్ పాషా, కరాటే చీఫ్ ఎగ్జామినర్, చింతకాయల దత్తు, కే. దత్తు, పుల్లరి వెంకటేశ్ ,కరాటే టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి. సలీంలు, మరియు కరాటే మాస్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



నవతెలంగాణ ఊట్కూర్

ఆర్‌బిఐ వారి సౌజన్యంతో విద్స్ వారి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని మహిళా సమాఖ్య భవనంలో అలాగే మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామం లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చాంద్ సుల్తానా, కౌన్సిలర్ రంగమొల్ల దశరథ్ మాట్లా డుతూ ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాల పరిచ యాలు రకాలు ,డిపాజిట్ ఖాతాలు లోన్ సౌకర్యంతో అదనపు ప్రయో జనాలు గురించి తెలిపారు. భీమా పెన్షన్ల ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ,ముద్ర యోజన పథకం,సుకన్య సమృద్ధి ,వాత్సల్య స్కీమ్ సైబర్ క్రైమ్ అంశాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



నవతెలంగాణ నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. యాబన్న, వెంకటయ్య, మొగులాన, మహేష్, కృష్ణయ్య ఐదుగురు వ్యక్తుల వద్ద నుండి రూ.6,700, 5 ద్విచక్ర వాహనాలు,1 బజాజ్ ఆటో, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, కోడిపందాలు ఆడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

108 ఉద్యోగికి ఉత్తమ ఉద్యోగి అవార్డు




నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని పేరపళ్ళ గ్రామానికి చెందిన రాజ్ కుమార్‌కు108 అంబులెన్స్‌లో ఉత్తమ సేవలు అందించి నందుకు రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ అవార్డు దక్కింది. గత పది సంవత్సరాల నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తు, తన విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో నవజాత శిశువును రక్షించినందుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ రాష్ట్ర 108 స్టేట్ హెడ్ ఖలీదు, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్‌చే అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, 108 జిల్లా అధికారి రాఘవేందర్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్ ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

సత్యశోధన యాత్ర 100 రోజులు 1000 కిలోమీటర్లు

నవతెలంగాణ నారాయణపేట



బాపు బాటలో సత్యశోధన యాత్ర 100 రోజులు 1000 కిలో మీటర్లు డాక్టర్ విజయకుమార్ రిటైర్డ్ డిఈఓ ముగింపు సమా వేశం అచ్చంపేట లోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ముని మనుమడు తుషార్ గాంధీ మరియు అచ్చం పేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఈ సమావేశానికి హాజరై వారిని గొంగడితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ రాష్ట్ర అధ్యక్షులు గున్న రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు డా. నరసింహా రావు సగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ లాండగే, కోశాధికారి శ్రీనివాస్ దోత్రే, పతంజలి యోగా సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్, విశ్వ మానవతా సంస్థ నారాయణపేట కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ ఊట్కూర్



సంక్రాంతి పండుగను పురస్కరించి ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్ లోని భవాని మందిర ఆవరణలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 14 మంది మహిళలు పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలకు బహుమతులు సంక్రాంతి పండుగ రోజు ఇవ్వడం జరుగుతుంది ఎఫ్ ఎస్ కె సమాజ్ కమిటీ సభ్యులు అన్నారు ఈ ముగ్గుల పోటీలకు ఉపాధ్యాయులు కర్ణాకర్ , బీఈడీ లెక్చరర్ రాఘవేందర్ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ అశోక్ కుమార్ చౌదరి, ఎస్ ఎస్ కే సమాజ్ మహిళా అధ్యక్షురాలు రాధా ప్రకాష్, కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పథకాల అమలుకు లబ్ధిదారుల జాబితాను

పారదర్శకంగా పూర్తి చేయాలి



నవతెలంగాణ- నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త పథకాలకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరిని ఎంపిక చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఈనెల 10న హైదరాబాద్‌లోని సచివాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమయ్యారు. శుక్రవారం నాటి సీఎం సమావేశపు ఎజెండాతో శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ కలెక్టర్ బెన్ శాలం జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీఓలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని, మీ పనితీరు ప్రభుత్వ పనితీరుకు కొలమానమని అన్నారు. ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వం పేదల కోసం కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఒక్కో మండలానికి నలుగురు మండలస్థాయి అధికారులు గ్రామస్థాయిలో రెవిన్యూ ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఆయా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నాలుగు పథకాల అమలుకు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు ఏరోజుకారోజు తమ పరిధిలోని నాలుగైదు గ్రామాలలో సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈనెల 20 నుంచి 24 వ తేదీ వరకు ఆయా గ్రామాలు, వార్డులలో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించి లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రకటించాలన్నారు. సభల సమన్వయం, నిర్వహణ కోసం ఒక మల్టీ డిస్ ప్లీనరీ బృందాన్ని క్లస్టర్ వారీగా నియమించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు. గ్రామ సభలలో ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి, విచారణ అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే సమయంలో అర్హులైన లబ్ధిదారుల డాటా ఎంట్రీ చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని, భూ భారతి (ధరణి) పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టా దారులకు రైతు భరోసా సహాయం అందుతుందన్నారు. వ్యవసాయ యోగం కానీ భూములను రైతు భరోసా నుండి తొలగించాలని రైతు భరోసా పథకం ఈనెల 26న అమలు చేయబడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూ. 6 వేల చొప్పున) సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 -2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవో లు పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, ఆ తర్వాత జిల్లాస్థాయిలో తాను (రెవెన్యూ అదనపు కలెక్టర్), జిల్లా సివిల్ సప్లై అధికారి పర్యవేక్షకులుగా ఉంటామని తెలిపారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డు సభలో ప్రదర్శించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని, ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను మండల, మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్‌లో నమోదు చేసి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసి కమిషనర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఆ జాబితాను కలెక్టర్, జీహెచ్ఎంసి కమిషనర్ పరిశీలించి సంతృప్తి చెందితే సీసీఎస్ లాగిన్ కు పంపుతారని, ఫైనల్ లిస్ట్ ప్రకారం సిసిఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆయన తెలిపారు. అయితే రేషన్ కార్డు లలో సభ్యుల చేర్పులు, తొలగింపులు కూడా చేయబడతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని, ఆర్సిసి, ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్లు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రజాపాలన దరఖాస్తులలో సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించ బడతాయని, లబ్ధిదారుల ఎంపిక ఇదే నెల 26 ననే పూర్తవుతుందన్నారు. కొత్త పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీవో రామచంద్ర నాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డిపిఓ కృష్ణ, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న



ఊరుకొండలో..



ఆత్మకూరులో..


నవతెలంగాణ - ఊరుకొండ

వడ్డెర జాతి ముద్దుబిడ్డ ఓబన్న చేసిన త్యాగాలు చిరస్మరణీయమని.. బ్రిటిష్ వారితో పోరాడిన యోధుడు వడ్డే ఓబన్న అని వడ్డెర సంఘం నాయకులు అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామంలో వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ.. రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 218 జయంతిని పురస్కరించుకొని పలువురు మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న త్యాగాలు చిరస్మరణీయమని.. బ్రిటిష్ వాళ్ళత పోరాడిన తీరును స్మరించుకున్నారు. వడ్డే ఓబన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారన్నారు. కార్యక్రమంలో ఆలకుంట లక్ష్మణ్, ఆలకుంట నిరంజన్, దశరథం, రాజు, అంజి, హరీష్, పురుషోతమ్, పండు, వినయ్, శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ :ధరూరు మండల కేంద్రంలోని శనివారం వైయస్సార్ విగ్రహం దగ్గర వడ్డెర జాతి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో వడ్డే ఓబన్న జ్యోతి ప్రజ్వలన చేసి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర జాతి నాయకులు మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు.వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని, ఆయన యొక్క ధైర్యం, నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి,మనం కూడా తమ మార్గంలో నడిచి,సమాజానికి, దేశానికి సేవ చేయాలని అన్నారు.







వనపర్తిలో..



పెబ్బేరులో..

ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో శనివారం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ఆర్డీఓ రామచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి, పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వడ్డెర ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డెర ఓబన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, ఎస్.సి. అధికారి ఉమాపతి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర మంజలి దత్తు, మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్రాములు, సహాయ కార్యదర్శి గంగప్ప, కోశాధికారి కృష్ణ, వడ్డెర సంఘం నాయకులు వెంకట్రాములు, బాల రాజ్, బసప్ప, బైరంకొండ రాములు, ఆశప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై యాత్రకు తరలిన అయ్యప్పస్వామి భక్తులు..



నవతెలంగాణ- మదనాపురం

మథనాపురం ఆంజనేయ స్వామి ఆలయం నుండి శబరిమలై యాత్రకు అయ్యప్ప స్వాములు శనివారం నాడు తరలి వెళ్ళారు.గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో 26 మంది అయ్యప్ప స్వామి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ర్యాలీగా శబరియాత్రకు వెళ్లారు.



నవతెలంగాణ
5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
ఆదివారం | జనవరి 12, 2025 | www.navatelangana.com

సంక్షేమ పథకాల అమలుకు జాబితా తయారు

- అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుంచి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి, 19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎట వీర భద్రప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత, లక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్ఐలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాలమూరు-డిండి ఎత్తిపోతల జల చౌర్యం ఆపేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

హైదరాబాద్‌లో ఆదివారం జరిగే రౌండ్‌టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలంగాణా జన సమితి కార్యాలయంలో వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పాలమూరుకు హక్కుగా దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ప్రాజెక్టుకు దారిమళ్లించే ప్రయత్నాలు విడనాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేయాలనే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటా సాధించాలని, జూరాల కుడి కాలువను ఆధునీకరించాలని, చివరి ఆయకట్టు వరకు తుంగభద్ర జలాలు అందించే చర్యలు గైకొనాలని, సుంకేసుల స్థాయిలో ఆర్‌డీఎస్ ఆధునీకరించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు 12-1-2025న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటల నుంచి జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత రౌండ్ టేబుల్ సమావేశనికి హాజరై కృష్ణా జలాల చౌర్యం పై గొంతెత్తి నినదించి మనకు జరుగుతున్న అన్యాయం ఎదుర్కోవడానికి సమాయత్తం కావడం కోసం కదలి రావాలని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, యువజన, రైతు కూలీ, మేధావులకు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ.ఇక్బాల్ పాషా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గోపాల్, తెలంగాణా ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి స్వామి, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ. రహమతుల్లా పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

- జడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



నవతెలంగాణ-మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రహెమన్‌కు రూ.14వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కపట్రాల వెంకట్రాములు, పాతపాలెం ఆనంద్ గౌడ్, జహంగీర్, జమాల్, మాజీ సర్పంచ్ జాన్, ఓబులోనిపల్లి పరుశ, కాకులారం శ్రీనివాస్ రెడ్డి, ధోని ఆంజనేయులు, నర్సింహులు తదితరులు ఉన్నారు.

శ్రీ తిమ్మప్ప స్వామికి హోరెత్తిన భక్తులు



నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. దేవాలయానికి ఉదయం నుండే భక్తుల రాక ఉండటంతో దేవాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మల్దకల్ గ్రామానికి చెందిన పి.మన్విత, సంతోష్ కుమార్ కూతురు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి మధుసూదనాచారి, రవి ఆర్యవైశ్య సంఘం నాయకులు మనసాని నాగరాజు, నరేందర్, ఉప్పరి నారాయణ, నాయక మధు తదితరులు పాల్గొన్నారు.

చేతురాల పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-గట్టు

మండలం రాయపురం గ్రామంలో గోకరమయ్య ఉర్సు సందర్భంగా చేతిరాళ్ల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు హాజరయ్యారు. అనంతరం చేతిరాళ్లకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బిబాసు హనుమంతు నాయుడును గ్రామస్తులు, గజమాల శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఉర్సు సందర్భంగా చేతిరాళ్ల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గోకురుమయ్య ఉర్సు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంతకముందుగా, ఆయనకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో డి.శేఖర్ నాయుడు, నూర్ పాషా, శ్రీరాములు, ఎస్.రాము నాయుడు, రాజు నాయుడు, తిమ్మప్ప గౌడ్, రాయపురం వీరేష్, ముని మౌర్య కర్రెప్ప, ఓబులేష్, మొబ్బు తిమ్మప్ప, వీరెష్, మారెప్ప, బుడ్డ తిమ్మప్ప, నరసింహులు, తిమ్మా రెడ్డి, సుధాకర్, మట్టి తిమ్మప్ప, కామేష్, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జమ్ములమ్మ పరశురాముడు దేవస్థాన

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ ఇలవేల్పు అయిన జములమ్మ అమ్మవారి పరుశరాముడు దేవస్థానం నూతన చైర్మన్, డైరెక్టర్స్ పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. దేవాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే సమక్షంలో దేవాదాయ శాఖ అధికారులు నూతనంగా నియామకంమైన చైర్మన్, డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేశారు. జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ బోయ వెంకట్ రాములు, డైరెక్టర్స్‌కు ఎమ్మెల్యే దంపతులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం దినదిన అభివృద్ధి చెందుతుంది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి ఆశీస్సులతో నాకు మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నడిగడ్డ ఇలవేల్పుగా అయిన జములమ్మ అమ్మవారి దర్శనానికి కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా భక్తులు రోజురోజుకు పెరగడం జరుగుతుంది కాబట్టి భక్తులకు అసౌకర్యం కలిగించకుండా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నా వంతు కృషి చేస్తూ పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేవాలయంలో అమ్మవారికి బంగారు క్రీటము అలంకరించినానికి ఆభరణాలను భక్తుల సహకారంతో, అదేవిధంగా దాతల సహకారంతో తయారు చేయించి భక్తులు ఇచ్చిన బంగారంలను అమ్మవారి కిరీటంలో అలంకరణ ఆభరణాలను ఈ నూతన కార్యవర్గ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేవాలయం సమీపంలో రూ. 2కోట్లతో కళ్యాణ మండపం ఏర్పాటు చేసి బీదా మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి వారు వివాహ శుభకార్యాలు నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. జములమ్మ దేవాలయ అభివృద్ధి కొరకు త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుంది. రూ.80 లక్షలతో కళ్యాణ మండపం, డైనింగ్ హాల్ను నిర్మాణం చేసి ప్లాన్స్, ఎస్టిమేట్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. దేవాలయ గేటు దగ్గర ఐదు షాపులు నిర్మాణం చేయడం జరిగింది. వాటి ద్వారా వచ్చిన డబ్బులను దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. రూ.60లక్షలతో మరొక 10 షాపులను నిర్మాణం చేసి వాటి ద్వారా వచ్చిన డబ్బులను దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో జములమ్మ దేవాలయంలో మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఒక పుణ్యక్షేత్రం వలె తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన చైర్మన్ మాట్లాడుతూ శ్రీ జములమ్మ ఆలయ కమిటీ చైర్మెన్‌గా అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రివర్యులకు ఇన్చార్జి మంత్రికి దేవాదాయ శాఖ మంత్రికి, ఎంపీకి, గద్వాల ఎమ్మెల్యేకి ప్రత్యేకమైన ధన్యవాదాలు. నాపై నమ్మకం ఉంచి నాకు జమ్ములమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి ఎల్లప్పుడు రుణపడి ఉంటాను, జములమ్మ ఆలయ అభివృద్ధిలో నా వంతు కృషిచేసి దేవాలయ అభివృద్ధి కొరకు తోడ్పాటు అని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో త్వరలో జరగబోయే జాతర బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి దేవాలయ వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలతో లాంటి ఇబ్బంది లేకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, వినియోగదారుల ఫోరం రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి మాజీ చైర్మన్ చెన్నయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఆలయం చైర్మన్ సతీష్, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్స్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి





నవతెలంగాణ-జోగులంబ గద్వాల

స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయుడని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 218వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించే సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా ఉండి సమరయోధులు వడ్డెర ఓబన్న కూడా పోరాటం చేసి తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు. గద్వాల జిల్లాలోని వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పూడూరు కృష్ణ, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

- వడ్డే ఓబన్న జీవితం ఆదర్శం
  - అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ

వడ్డే ఓబన్న జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం ఐడీఓసీ ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని, ఆయన యొక్క ధైర్యం, నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి, మనం కూడా తమ మార్గంలో నడిచి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఏవో వీరభద్రప్ప, బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

- వడ్డెర ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి
  - బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య

స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన వీరుడని, భావితరాలకు ఆదర్శప్రాయుడని, ఆయన చరిత్ర రాబోయే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాలలో ఆయన చరిత్రను ప్రచురించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఐజ మండల వడ్డెర సంఘం నాయకులు, ఐజ మండల, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

- కొత్తగా 2024 డీఎస్సీ ద్వారా టీచర్ జాబ్ పొందిన వడ్డెర ఉద్యోగులకు సన్మానం..

గద్వాల జిల్లా కేంద్రంలోని హీరో షోరూమ్ ఎదురుగా జిల్లా వడ్డెర ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం జిల్లాలోని వడ్డెర ఉద్యోగుల ఆధ్వర్యంలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 218వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా 2024 డీఎస్సీ ద్వారా టీచర్ జాబ్ పొందిన గద్వాల్ టౌన్‌కు చెందిన సంపంగి సంతోష్, పాల్వాయి గ్రామానికి చెందిన శిరీషలను సన్మానించడం జరిగింది.టీచర్ ఉద్యోగంలో స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన ఉస్సేన్, కృష్ణలకు సన్మానం చేయడం జరిగింది. టీచర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుంచి జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ బడ్డె ఓబన్న నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జనవరి 11, 1807న జన్మించారు. రాయలసీమలో వర్షాధార పంటలపై ఆధారపడి బతికే రైతులపై బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టాల ద్వారా పండిన పంట కంటే అధిక పన్నులు వసూలు చేస్తూ, పన్నులు కట్టని రైతుల భూములు జప్తు చేస్తూ ప్రజల ధన, మాణ, ప్రాణాలను సైతం హరించేవారు. రాయలసీమ రైతుల హక్కుల కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైనిక అధ్యక్షుడిగా వడ్డె ఓబన్న రైతులను, సంచార బహుజన జాతులను చైతన్య పరిచి సుమారు 9000 మందితో సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆ సైన్యానికి సైన్యాధక్షుడిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర ఉద్యోగులు నాగరాజు, శ్రీరాములు, ఉప్పలపాటి కృష్ణ, దేవేందర్, సుజాత, కుల పెద్దలు రాధా కృష్ణ, లక్ష్మన్న నర్సింహులు, బాబు, గోపాల్, ఐడియా పరుష రాముడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





వెన్నచర్ల పెద్ద చెరువు కట్ట డ్యామేజి మినీ ట్యాంక్ బండ్ తయారికి ఎస్టిమేషన్ సర్వే



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామ పెద్ద చెరువు కట్ట యొక్క డ్యామాజీ, ట్యాంక్ బాండ్ నిర్మించడం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ శాఖ అధికారి ఏఈ బాలకృష్ణ సర్వే టీమ్ పెద్ద చెరువుకట్ట డ్యామేజిని, మినీ ట్యాంక్ బాండ్ నిర్మాణం సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భీరం భాస్కర్ రెడ్డి, సాకలి వెంకటేష్, కావలి కురుమయ్య అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన బస్సు మోని శ్రీనివాసులు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. శ్రీనివాసులు కుటుంబాన్ని శనివారం వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబానికి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రూ . 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య , నాయకులు ఎండి హమీద్ ,సిమ్ముల తిరుపతిరెడ్డి , శ్రీనివాసులు, మారెపల్లి శ్రీను, తుంగ శీను తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు శనివారం జోగులాంబ ఆలయంలో ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్నట్లు, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1 వరకు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, కరపత్రాలు, 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బి.నాగేశ్వర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు విశ్వనాథ రెడ్డి, గోపాల్, జగదీశ్వర్ గౌడ్, నాగ శిరోమణి, సరస్వతి, జగన్ మోహన్ నాయుడు, జి.వెంకటేశ్వర్లు, కే.జయరాముడు, ఏ.వెంకటేశ్వర్లు, జి.పులెందర్, గ్రామపెద్దలు, ప్రజలు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

